# భవిత

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి

ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.

జ్యోతిష్య వాస్తు పండితురాలు

శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814

www.padmajaastro.com



# రత్నధారణ-సూచనలు

జ్యోతిష శాస్త్రం నమ్మకం మీద ఆధారపడ్డ శాస్త్రం. మనిషి జీవితంలో జ్యోతిషం, వాస్తు రెండిటి ప్రభావం కలిపి ఉంటుంది. ఇందులో జ్యోతిషం శారీరక అంగాలలో కన్ను అయితే వాస్తు దృష్టిలాంటిది. ప్రతివాడి జీవితంలో ఈ రెండింటి ప్రభావాన్ని దాటి ఉండవు. అలాగే రత్న ధారణ కూడా. రత్నాలు ధరించే విషయంలో కూడా కొన్ని అపోహలు ఉన్నాయి. ఫలానా నక్షత్రంలో పుట్టాం కనుక ఈ రత్నం ధరిస్తే మంచిదని భావిస్తుంటారు చాలా మంది. కానీ అది సరికాదు. దానికీ కొన్ని నియమాలు ఉంటాయి. ఈ వారం అవేంటో తెలుసుకుందాం.

1. భరణి, పుబ్బ, పూర్వాషాఢ నక్షత్రాలలో పుట్టాం, మేం శుక్ర దశలో పుట్టాం కనుక 'డైమండ్' ధరించాం అంటారు కొందరు.

2. మాకు ఏలిన నాటి శని జరుగుతోంది అని 'నీలం' ఇచ్చారు. పెట్టుకున్నాం అని మరి కొందరు అంటారు.

3. మొన్నటి దాకా శుక్రదశలో రాహువు అంతర్దశ అని 'గోమేధికం' పెట్టాం, ఇపుడు శుక్ర దశలో 'గురువు' అంతర్దశ అని 'పుష్యరాగం' పెట్టుకుంటాం అని ఇంకొందరు చెప్తున్నారు.

అసలు ఈ విధానాలు సరైనవేనా? ఇలా పెట్టుకున్నా మాకు మంచి ఫలితాలు రావడం లేదని మరికొందరి సందేహం.

శుక్రదశలో పుట్టామని డైమండ్, రాహు నక్షత్రంలో (ఆరుద్ర, శతభిషం, స్వాతి) పుట్టామని గోమేధికం, గురు నక్షత్రాలలో (పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర) కనక పుష్యరాగం, కేతు నక్షత్రాలలో ( అశ్వని, మఖ, మూల)లో పుట్టామని పిల్లి కన్ను రాయి, రవి నక్షత్రాలలో (కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ ) అని కెంపు, శని నక్షత్రాలు (అనూరాధ, పుష్యమి, ఉత్తరాభాద్ర) అని నీలం, బుధ నక్షత్రాలు (ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి) అని పచ్చ, చంద్ర నక్షత్రాలు (రోహిణి, హస్త, శ్రవణం) అని ముత్యం ధరించడం సరైన విధానం కాదు.

ఇంకొందరు 'నవ రత్నాలు' కలిపి ధరిస్తారు. అది కూడా సరైన విధానం కాదు. మనిషి.. మనిషికి జాతకంలో తేడా ఉన్నట్లే సరిపోయే రత్నాలు వేరు గా ఉంటాయి కదా? నక్షత్రాన్ని ప్రధానంగా చేసుకొని రత్నధారణ, దశను ప్రధానంగా తీసుకొని, ఏలిన నాటి శని అని, కుజ దోషం అని... ఇంకా నవరత్న ధారణ వంటివి చేస్తే ఉపయోగం లేదు.

సరిగ్గా తెలుసుకోకుండా పైన చెప్పినట్లుగా నక్షత్రాలను బట్టి, రాశులను బట్టి, దశలను బట్టి, కుజ, శని దోషాలను బట్టి ఎవరికి తోచిన విధంగా వారు రత్నాలు ధరించడం వల్ల మంచి ఫలితాల కన్నా ఇబ్బందులే ఎక్కువ ఎదుర్కొనే అవకాశాలు ఉంటాయి. శాస్త్రంలో తప్పు లేదు. కాని సాధన చేసి చెప్పే వ్యక్తులలో తేడా ఉంటుంది. తాత్కాలికంగా ఏదో రత్నం ఆ సమయానికి చెప్పి ఆ దశ దాటిన తర్వాత మరొక రత్నం చెప్పి... ఇది కాకపోతే అది పెట్టుకో అని జ్యోతిష్కులు చెప్పినా...ఫలితాన్ని అనుభవించాల్సింది పెట్టుకున్న వారే కదా!

సరియైన (మనకి సరిపోయే) రత్నాన్ని ఖచ్చితంగా చెప్పగలిగిన జ్యోతిష్కుని ఎన్నిక చేసుకోవటం కూడా ఒక అదృష్టమే అని చెప్పాలి. మనకి సరైన సమయం వస్తే తప్ప అలాంటి వ్యక్తిని కలవలేం. రకరకాల రత్నాలు ధరించి విసిగిపోయి ఏది పెట్టుకోవాలి, ఏది పెట్టుకోకూడదో అర్థం కాక, ఎవర్ని నమ్మాలో ఎవర్ని నమ్మకూడదో తేల్చుకోలేక విసిగిపోయి, విరక్తి కలిగి, శాస్త్రం మీదనే అపనమ్మం ఏర్పడి, 'అబ్బో చాలామంది జ్యోతిష్కులని కలిశాం, వారు చెప్పిన ఆ రత్నాన్ని ధరించాం. ఈ రత్నాన్ని ధరించాం.. పెద్ద మార్పు ఏమీ లేదు' అని వాపోయే వారి సంఖ్య కోకొల్లలు.

అనేకమంది జ్యోతిష్కులని కలిసి విసుగెత్తిపోయిన వారికి కొన్ని సూచనలు...

★ అసలు నక్షత్రాల ఆధారంగా, దశల ప్రధానంగా, దశలను బట్టి రత్నాన్ని సూచిస్తే పెట్టడం సరియైన పద్ధతి కాదు అని గ్రహించాలి.

★ మీరు పుట్టిన తేది, సమయం, స్థలం, ఆధారంగానే జాతక చక్రాన్ని తయారు చేసి దానిలో గ్రహస్థితి ఆధారంగా మీకు 'ఏ విధమైన రత్నాన్ని' సూచించాలి అని తెలిసిన పండితులను మాత్రమే సంప్రదించాలి.

★ దశ, దశకీ రత్నాలు మారటం అనేది నిజం కాదు అని గ్రహించాలి ( అంటే శుక్రునిలో రాహువు అని గోమేధికం.. ఆ తర్వాత శుక్రునిలో గురువు అని 'పుష్యరాగం' అనే మార్పులు చేయకూడదు).

( ఇంకా ఉంది)



మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ............................ పుట్టిన తేదీ : ............................

పుట్టిన సమయం : ...................... పుట్టిన వూరు (మండలం) : .............

ప్రశ్న : ............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత' 'సూర్య' ఆదివారం

సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,

ఫ్యాక్స్: 040 2360 0024. sunday@suryaa.com